ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ముఖ్యమంత్రి గారి కార్యాలయం - అద్దె వాహనములు సమకూర్చిన జి.ఎం.ఆర్. టూర్స్ & ట్రావెల్స్, గుంటూరు కు జనవరి, 2020 నెలకు అయిన ఖర్చు రూ.4,54,486/- (నాలుగు లక్షల ఏభై నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఆరు రూపాయలు) ను మంజూరు చేయుట – పునఃప్రమాణీకరణ (Revalidation) - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య:864 తేదీ: 20-05-2020

పరిశీలించండి:-

1. డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి వారి లేఖ సంఖ్య 8120/ సి2/డిఓపి/2020, తేది:20-03-2020.
2. జీ.ఓ. ఆర్ టి సంఖ్య: 628, సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ, తేదీ: 26-03-2020.

***

ఉత్తర్వు:

పై సూచిక 2 లో జి జనవరి, 2020 నెలకు జి.ఎం.ఆర్. టూర్స్ & ట్రావెల్స్, గుంటూరు సమకూర్చిన అద్దె వాహనములకు అయిన ఖర్చు రూ.4,54,486/- (నాలుగు లక్షల ఏభై నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఆరు రూపాయలు) "2052- సెక్రటేరియట్ సాధారణ సర్వీసులు - ఎం హెచ్ -090- సచివాలయం - ఎస్ హెచ్ (05) – మంత్రి వర్గులకు కేటాయించిన వ్యక్తిగత సిబ్బందికి – 130 – ఆఫీస్ ఖర్చులు - 134 – పైవేటు వాహనాలు అద్దెకు తీసుకొనుట, నుండి మంజూరు చేయుచు ఉత్తర్వులు జారీ చేయడమైనది. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్. సి) శాఖ వారు 2019-20 ఆర్థిక సంవత్సరములో సరిపడా నిధులు లేనందున త్రిప్పి పంపినారు.

2. కావున పై సూచిక 2 లో జారీ చేసిన ఉత్తర్వులను 2020-21 ఆర్థిక సంవత్సరమునకు పునఃప్రమాణీకరణ (Revalidation) చేయడమైనది.

3. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ వారు పైన పునఃప్రమాణీకరణ (Revalidation) చేసిన నగదును సంబంధిత ఏజెన్సీ బ్యాంకు ఖాతాకు జమ చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాము.

ప్రవీణ్ ప్రకాష్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, (రాజకీయ)(పూర్తి అదనపు బాధ్యతలు)

ఈ క్రింది వారికి:

సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ (అసలు బిల్లుల తో)

డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి

ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము వెలగపూడి.

చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఆంజనేయ టవర్స్, ఇబ్రహీంపట్నం, విజయవాడ.

జి.ఎం.ఆర్. టూర్స్ & ట్రావెల్స్, గుంటూరు

//ఉత్తర్వుల మేరకు :: జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి)